నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జనవరి 30 2026

suryachitramagazine@gmail.com



# దురంధర్ దునియా

## బాక్సాఫీస్ ఊచకోత.. 8ఏళ్ల రికార్డు గల్లంతు

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జనవరి 30 2026




# ధురంధర్ దునియా

## బాక్సాఫీస్ ఊచకోత.. 8ఏళ్ల రికార్డు గల్లంతు

**బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్' ప్రభంజనం కొనసాగుతోంది. విడుదలై మూడో వారం పూర్తవుతున్నా కూడా సినిమా జోరు ఏమాత్రం తగ్గడం లేదు. ప్రతి రోజూ కొత్త రికార్డులు సృష్టిస్తూ ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షిస్తోంది. మూడో శనివారం 16వ రోజున 'ధురంధర్' రూ.39 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి, ఇప్పటివరకు ఆల్‌టైమ్ రికార్డుగా ఉన్న 'బాహుబలి 2' (రూ.36 కోట్లు) రికార్డును బ్రేక్ చేసింది. అవతార్ లాంటి భారీ హాలీవుడ్ సినిమా విడుదలైనప్పటికీ ధురంధర్ కలెక్షన్లపై ప్రభావం పడకపోవడం విశేషం. ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ నటించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ ఇండియన్ బాక్సాఫీస్‌లో సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది.బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తున్న 'ధురంధర్ ' మూవీ రోజురోజుకూ కొత్త రికార్డులతో దూసుకుపోతోంది.**

మూడో వారంలోకి ఎంటరైనా ఈ సినిమా జోరు ఏమాత్రం తగ్గడం లేదు. ప్రతి రోజూ కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తూ, ప్రేక్షకులను థియేటర్లకు భారీగా ఆకర్షిస్తోంది. ముఖ్యంగా థర్డ్ వీక్‌లో కూడా వసూళ్లలో ఎలాంటి తగ్గుదల లేకపోవడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అంతేకాదు, తాజాగా విడుదలైన హాలీవుడ్ బిగ్గెస్ట్ మూవీ 'అవతార్' ఇండియా కలెక్షన్లను కూడా 'ధురంధర్' అధిగమించడం ఈ సినిమా క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే స్పష్టమైన నిదర్శనంగా మారింది.ఇదిలా ఉండగా, మూడో శనివారం 'ధురంధర్' మరో సంచలన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. కలెక్షన్ల విషయంలో ఇప్పటివరకు ఏ భారతీయ సినిమా సాధించని స్థాయిలో వసూళు నమోదు చేసి ఇండస్ట్రీ రికార్డ్సను తిరగరాసింది. ఈ రికార్డు ప్రాధాన్యత ఏమిటంటే, దాదాపు 8 సంవత్సరాలుగా ఎవరూ టచ్ చేయలేకపోయిన 'బాహుబలి 2' రికార్డును 'ధురంధర్' బ్రేక్ చేయడం విశేషం. ఇండియన్ బాక్సాఫీస్ చరిత్రలో 16వ రోజు అత్యధికంగా గ్రాస్ వసూళ్లు సాధించిన చిత్రంగా 'బాహుబలి 2' ఇప్పటివరకు అగ్రస్థానంలో కొనసాగింది. ఆ సినిమా 16వ రోజు ఇండియా వైడ్‌గా సుమారు రూ.36 కోట్ల గ్రాస్ వసూళ్లు నమోదు చేసి, ఆల్‌టైమ్ రికార్డుగా నిలిచింది. ఈ రికార్డును ఇప్పటివరకు ఏ సినిమా అధిగమించలేకపోయింది. అయితే ఇప్పుడు 'ధురంధర్' ఆ చరిత్రను మార్చేసింది. 16వ రోజు ఏకంగా రూ.39 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి 'బాహుబలి 2' పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టింది. దీంతో 'ధురంధర్' ఇండస్ట్రీ హిస్టరీలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది.ట్రేడ్ విశ్లేషకుల మాటల్లో చెప్పాలంటే, ఈ సినిమా జోరు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మరిన్ని బాక్సాఫీస్ రికార్డులు 'ధురంధర్' ఖాతాలో చేరడం ఖాయం. అవతార్ 3 లాంటి భారీ హాలీవుడ్ సినిమా విడుదలైనప్పటికీ, 'ధురంధర్' కలెక్షన్లపై ఎలాంటి ప్రభావం పడకపోవడం దీని బలమైన కంటెంట్‌కు నిదర్శనం అంటున్నారు. 'ధురంధర్' ఒక భారీ బడ్జెట్ హిందీ స్పై యాక్షన్ థ్రిల్లర్. ఈ చిత్రానికి ఆదిత్య ధర్ దర్శకత్వం వహించగా, రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించారు. డిసెంబర్ 5, 2025న విడుదలైన ఈ సినిమా కథ మొత్తం కరాచీ అండర్ వరల్డ్ చుట్టూ తిరుగుతుంది. ఐఎస్ఐ, అండర్ వరల్డ్ మధ్య జరిగే సంఘటనల్లోకి ఒక రహస్య పాత్ర చొరబడి కథను ఆసక్తికరంగా ముందుకు నడిపిస్తుంది. రణవీర్ సింగ్‌తో పాటు ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా , అర్జున్ రాంపాల్, సారా అర్జున్ వంటి స్టార్ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. ముఖ్యంగా అక్షయ్ ఖన్నా పోషించిన పాత్రపై ప్రత్యేకంగా ప్రశంసలు దక్కుతున్నాయి. కంటెంట్, నటన, మేకింగ్ అన్నీ కలిసి 'ధురంధర్'కి బాక్సాఫీస్ వద్ద అసాధారణ విజయాన్ని అందించాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. 90 కోట్ల నష్టం.. ఎలా..?రణవీర్ సింగ్ హీరోగా వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. 2025లో రూ.1000 కోట్ల మార్కును దాటిన ఏకైక భారతీయ చిత్రంగా నిలిచి, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతోంది. అయితే ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల వర్షం కురుస్తున్నా, ఒక కీలక మార్కెట్‌లో మాత్రం ఎదురు దెబ్బ తగిలింది. దాని వల్ల డిస్ట్రిబ్యూటర్లకి భారీ నష్టం వాటిల్లింది. 2025లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన సినిమా ధురంధర్. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ, ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది. పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్, ఈ ఏడాది చివర్లో భారతీయ సినిమాకు ఒక భారీ ముగింపునిచ్చింది. ఈ ఏడాది రూ.1000

3వ పేజీలో...



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం జనవరి 30 2026



2వపేజీ తరువాయి...





కోట్ల క్లబ్ లో చేరిన ఏకైక ఇండియన్ సినిమాగా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం భారతదేశంలోనే కాకుండా యూరప్, నార్త్ అమెరికా వంటి దేశాల్లో కూడా ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అయితే భారీ సక్సెస్ సాధించిన ఈ సినిమాకి ఒక్క చోట మాత్రం నష్టాలు వచ్చాయని తెలుస్తోంది.ఉరి ఫేమ్ ఆదిత్య ధర్ దర్శకత్వంలో ధురంధర్ సినిమా తెరకెక్కింది. ఇందులో రణవీర్ సింగ్ హీరోగా నటించగా.. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్, సారా అర్జున్ కీలక పాత్రలు పోషించారు. యదార్థ సంఘటనల ఆధారంగా, ఇంటెలిజెన్స్ ఏజెన్సీల చుట్టూ తిరిగే పవర్ ఫుల్ స్టోరీతో ఈ చిత్రాన్ని రూపొందించారు. డిసెంబర్ 5న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మొదటి రెండు రోజులు పెద్దగా వసూళ్లు రాలేదు. కానీ మూడో రోజు నుంచి అనూహ్యంగా పుంజుకుంది. హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో బాక్సాఫీస్‌ను షేక్ చేయడం మొదలుపెట్టింది. కలెక్షన్ల సునామీ సృష్టించింది.ఇక అసలు విషయానికొస్తే, ధురంధర్ చిత్రం భారత్‌తో సహా అనేక దేశాల్లో విడుదలైంది. వెయ్యి కోట్లు దాటినప్పటికీ, గల్ఫ్ దేశాల్లో మాత్రం ఈ సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమాసియాలోని బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో ఈ సినిమాపై నిషేధం విధించారు. దీంతో గల్ఫ్ మార్కెట్‌లో నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది. దాదాపు రూ.90 కోట్లు నష్టం వాటిల్లినట్లు ఓవర్ సీస్ డిస్ట్రిబ్యూటర్ ప్రణబ్ కపాడియా వెల్లడించారు.యాక్షన్ చిత్రాలకు గల్ఫ్ మార్కెట్ లో మంచి ఆదరణ ఉంటుంది. గతంలోనే అనేక భారతీయ చిత్రాలు అక్కడ అనూహ్యమైన వసూళ్లు రాబట్టాయి. అందుకే ధురంధర్ చిత్రాన్ని భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. కానీ కథాంశంపై అభ్యంతరాలు వ్యక్తం అవ్వడంతో సినిమాని బ్యాన్ చేశారు. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా సన్నివేశాలు ఉండటంతో ఆయా దేశాలు సినిమాని నిషేదించినట్లుగా వార్తలు వచ్చాయి. అయినప్పటికీ గల్ఫ్ లో విడుదల చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదని, అక్కడ విడుదల కాకపోవడంతో సుమారు రూ.90 కోట్లు నష్టపోయామని, కానీ ఈ విషయంలో ఏమీ మాట్లాడలేమని, అందరి మనోభావాలను గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉంటుందని ప్రణబ్ కపాడియా పేర్కొన్నారు.గల్ఫ్‌లో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ మిగతా ఏరియాలలో ధురంధర్ హవా కొనసాగుతూనే ఉంది. ఇప్పటివరకు ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ. 1100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. న్యూ ఇయర్ లో మరిన్ని కలెక్షన్ రావడం ఖాయమని అంటున్నారు. ఇక 2026 మార్చి 19న ధురంధర్ 2 సినిమాని రిలీజ్ చెయ్యాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



**ఈ రికార్డును ఇప్పటివరకు ఏ సినిమా అధిగమించలేకపోయింది. అయితే ఇప్పుడు 'ధురంధర్' ఆ చరిత్రను మార్చేసింది. 16వ రోజు ఏకంగా రూ.39 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి 'బాహుబలి 2' పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టింది. దీంతో 'ధురంధర్' ఇండస్ట్రీ హిస్టరీలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది.ట్రేడ్ విశ్లేషకుల మాటల్లో చెప్పాలంటే, ఈ సినిమా జోరు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మరిన్ని బాక్సాఫీస్ రికార్డులు 'ధురంధర్' ఖాతాలో చేరడం ఖాయం. అవతార్ 3 లాంటి భారీ హాలీవుడ్ సినిమా విడుదలైనప్పటికీ, 'ధురంధర్' కలెక్షన్లపై ఎలాంటి ప్రభావం పడకపోవడం దీని బలమైన కంటెంట్‌కు నిదర్శనం అంటున్నారు.**









ఒంపు సొంపులతో కవ్విస్తున్న హాట్ బ్యూటీ షర్మిలా మాంద్రే .. షర్మిలా తెలుగులో అల్లరి నరేష్ హీరోగా 2013లో తెరకెక్కిన'కెవ్వుకేక' సినిమాలో హీరోయిన్‌గా చేసింది. అంతేకాదు ఆమె పది పైగా కన్నడ చిత్రాల్లో నటించి అక్కడ మంచి గుర్తింపు తెచ్చుకుంది. సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు ఫొటో షూట్లతో అప్‌డేట్లు ఇస్తూ ఫ్యాన్స్ అందరికి పండగ చేస్తుంది. మెరూన్ కలర్ స్విమ్‌సూట్‌లో అదరగొడుతుంది ఈ భామ.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 30 2026


డిజిటల్ వినోద ప్రపంచంలో ఇప్పుడు అసలైన పోటీ మొదలైంది. ఒకప్పుడు కేవలం టీవీలకే పరిమితమైన ఆడియన్స్, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ టీవీల ద్వారా ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కు అలవాటు పడిపోయారు. డిజిటల్ వినోద ప్రపంచంలో ఇప్పుడు అసలైన పోటీ మొదలైంది. ఒకప్పుడు కేవలం టీవీలకే పరిమితమైన ఆడియన్స్, ఇప్పుడు స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ టీవీల ద్వారా ఓటీటీ () ప్లాట్‌ఫామ్స్‌కు అలవాటు పడిపోయారు. గ్లోబల్ మార్కెట్‌లో ఏ ఓటీటీ సంస్థ అత్యధిక సబ్‌స్క్రైబర్లతో నంబర్ వన్ స్థానంలో ఉందనే చర్చ ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. తాజా గణాంకాల ప్రకారం, ప్రపంచంలోనే అతిపెద్ద స్ట్రీమింగ్ సర్వీసుల జాబితాలో నెట్‌ఫ్లిక్స్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, ఒక భారతీయ సంస్థ దానికి అతి సమీపంలోకి రావడం విశేషం. డిజిటల్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం, ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ 302 మిలియన్ల సబ్‌స్క్రైబర్లతో ప్రపంచవ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచింది. ఒరిజినల్ కంటెంట్, ఇంటర్నేషనల్ మూవీస్, రీజినల్ సినిమాలపై నెట్‌ఫ్లిక్స్ పెట్టిన ఫోకస్ ఈ స్థాయి విజయాన్ని తెచ్చిపెట్టింది. అయితే, గతంలో డిస్నీ+ హాట్‌స్టార్, జియో విలీనం తర్వాత ఏర్పడిన జియో హాట్‌స్టార్ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ వెన్నులో వణుకు పుట్టిస్తోంది. కేవలం 300 మిలియన్ల సబ్‌స్క్రైబర్లతో ఇది రెండో స్థానంలో నిలిచి, నంబర్ వన్ స్థానానికి కేవలం రెండు మిలియన్ల దూరంలోనే ఉంది. భారతదేశం వంటి భారీ జనాభా ఉన్న దేశంలో క్రికెట్ స్ట్రీమింగ్ హక్కులు తక్కువ ధరకే ప్లాన్స్ అందించడం జియో హాట్‌స్టార్‌కు కలిసి వచ్చింది. ముఖ్యంగా ఐపీఎల్ ఇతర భారీ స్పోర్ట్స్ ఈవెంట్స్ వల్ల

## నెట్‌ఫ్లిక్స్‌కు గట్టి పోటీ ఇస్తున్న జియో హాట్‌స్టార్




సబ్‌స్క్రైబర్ల సంఖ్య భారీగా పెరిగింది. మరోవైపు, అమెజాన్ ప్రైమ్ వీడియో 200 మిలియన్ల మందితో మూడో స్థానంలో ఉంది. ఈ సంస్థ కేవలం వినోదం మాత్రమే కాకుండా, ప్రైమ్ మెంబర్‌షిప్ ద్వారా షాపింగ్ బెనిఫిట్స్ కూడా కల్పించడం వల్ల దీనికి స్థిరమైన యూజర్ బేస్ ఉంది. ఈ రేసులో హెచ్‌బీఓ మాక్స్ డిస్నీ+ సంస్థలు నాలుగైదు స్థానాల్లో ఉన్నాయి. డిస్నీ+ హాట్‌స్టార్ నుండి విడిపోయిన తర్వాత గ్లోబల్ లెవల్‌లో డిస్నీ తన సబ్‌స్క్రైబర్లను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. వీటితో పాటు చైనాకు చెందిన టెన్సెంట్ వీడియో వంటి ప్లాట్‌ఫామ్స్ కూడా వంద మిలియన్ల మార్కును దాటి టాప్ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నాయి. అమెరికా ఇతర దేశాల్లో పాపులర్ అయిన పారామౌంట్+, హులు, పీకాక్ వంటి సంస్థలు ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఆమె బ్యాక్ గ్రౌండ్ ఏంటో తెలుసా?ఓటీటీ రంగంలో పెరిగిన ఈ పోటీ వల్ల ప్రేక్షకులకు వైవిధ్యమైన కంటెంట్ అందుబాటులోకి వస్తోంది. నెట్‌ఫ్లిక్స్ తన క్వాలిటీతో దూసుకుపోతుంటే, జియో-హాట్‌స్టార్ వంటి సంస్థలు మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ నంబర్ వన్ వైపు అడుగులు వేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ స్థానాల్లో మార్పులు జరిగే అవకాశం ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి మాత్రం ఈ టాప్ 10 స్ట్రీమింగ్ సర్వీసులు ప్రపంచ వినోదాన్ని శాసిస్తున్నాయి.ప్రపంచవ్యాప్తంగా టాప్ 10 స్ట్రీమింగ్ సర్వీసులు (సబ్‌స్క్రైబర్ల సంఖ్య):నెట్‌ఫ్లిక్స్: 302 మిలియన్లుజియో హాట్‌స్టార్: 300 మిలియన్లుఅమెజాన్ ప్రైమ్: 200 మిలియన్లుహెచ్‌బీఓ మాక్స్: 128 మిలియన్లుడిస్నీ+: 127 మిలియన్లుటెన్సెంట్ వీడియో: 117 మిలియన్లు: 101 మిలియన్లుపారామౌంట్+: 77 మిలియన్లుహులు: 55 మిలియన్లుపీకాక్: 41 మిలియన్లు




## జనవరి లాస్ట్ వీక్‌లో అదిరిపోయే ఎంటర్‌టైన్‌మెంట్..

**ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై ప్రతి వారం కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ వారం కూడా నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, జియో హాట్‌స్టార్, హులు వంటి వేదికలపై పలు భాషల్లో వినోదభరిత కంటెంట్ స్ట్రీమింగ్‌కు రానుంది. నెట్‌ఫ్లిక్స్‌లో 'బ్రిడ్జర్టన్ సీజన్ 4 పార్ట్ 1', 'చాంపియన్', 'ధురంధర్' విడుదల కానుండగా, ప్రైమ్ వీడియోలో 'దల్దల్' సిరీస్ అందుబాటులోకి వస్తోంది. జియో హాట్‌స్టార్‌లో 'గుస్తాఖ్ ఇష్క్', 'సర్వం మాయ' సినిమాలు స్ట్రీమింగ్‌కు రానున్నాయి. తెలుగు ప్రేక్షకులకు సన్‌నెక్స్ట్‌లో 'పతంగ్' విడుదల కానుంది. ఈ లిస్ట్ వీకెండ్ బింజ్ వాచ్‌కు పర్ఫెక్ట్ గైడ్‌గా నిలవనుంది.ఇటీవలి కాలంలో థియేటర్లతో పాటు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు ప్రేక్షకుల ప్రధాన వినోద కేంద్రాలుగా మారాయి. ప్రతి వారం కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు స్ట్రీమింగ్‌కు రావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది.**

యాక్షన్, థ్రిల్లర్, లవ్ స్టోరీలు, ఫ్యామిలీ డ్రామాలు మాత్రమే కాదు పాన్ ఇండియా, అంతర్జాతీయ కంటెంట్ కూడా ఒకే చోట అందుబాటులో ఉండటం ఓటీటీల ప్రత్యేకతగా మారింది. వీకెండ్ బింజ్ వాచ్ కోసం సినీ అభిమానులు ఎదురు చూసేలా ఈ వారం కూడా ప్రముఖ ఓటీటీ వేదికలు సరికొత్త వినోదంతో సిద్ధమయ్యాయి. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వీడియో, జియో హాట్‌స్టార్, హులు, సన్‌నెక్స్ట్, జీ5, సోనీలివ్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై విడుదల కానున్న సినిమాలు, వెబ్ సిరీస్‌లు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.నెట్‌ఫ్లిక్స్‌లో ఈ వారం కంటెంట్ వర్షమే కురవనుంది. జనవరి 27న 'టేక్ ద్యాట్' అనే ఇంగ్లీష్ సిరీస్ విడుదల కానుండగా, జనవరి 29న 'చాంపియన్' మూవీ, 'ఎ లెటర్ టు మై యూత్' అనే ఇండోనేషియన్ డ్రామా స్ట్రీమింగ్‌కు వస్తాయి. అదే రోజు 'డోంట్ లెట్స్ గో టు ది డాగ్స్ టునైట్' అనే ఇంగ్లీష్ మూవీ కూడా విడుదల కానుంది. జనవరి 29న ఎంతో మంది ఎదురుచూస్తున్న 'బ్రిడ్జర్టన్' సీజన్ 4 పార్ట్ 1 కూడా పలు భారతీయ భాషల్లో అందుబాటులోకి రానుంది. జనవరి 30న 'ధురంధర్', '96 మినిట్స్', 'ది గ్యాంగ్నామ్ ప్రాజెక్ట్' వంటి ఇంటర్నేషనల్ టైటిల్స్ విడుదల కానుండగా, ఫిబ్రవరి 1న 'సుల్లివాన్స్ క్రాసింగ్' సిరీస్ స్ట్రీమింగ్ ప్రారంభమవుతుంది. బుక్ మై షోలో ఆల్ టైమ్ రికార్డ్... 'మన శంకర వరప్రసాద్ గారు' ఎక్కడా తగ్గట్లేదుగా!అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ వారం రెంట్ కేటగిరీలో పలు హాలీవుడ్ సినిమాలు అందుబాటులోకి వస్తున్నాయి. 'ప్రైమేట్', 'అనాకొండ', 'జూటోపియా 2', 'గ్రీన్‌ల్యాండ్ 2: మైగ్రేషన్' వంటి సినిమాలు జనవరి 27 నుంచి రెంట్‌కు అందుబాటులో ఉంటాయి. జనవరి 28న 'ది రెకింగ్ క్రూ' స్ట్రీమింగ్‌కు రానుండగా, జనవరి 30న 'గ్రిజ్లీ నైట్', 'పీచెస్ గోస్ బనానాస్' సినిమాలు విడుదల కానున్నాయి. అదే రోజు 'దల్దల్' అనే హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల వెబ్ సిరీస్ కూడా ప్రైమ్‌లో స్ట్రీమింగ్ ప్రారంభమవుతుంది.జియో హాట్‌స్టార్ ఈ వారం విభిన్న భాషల కంటెంట్‌తో ముందుకొస్తోంది. జనవరి 27న హిందీ రొమాంటిక్ డ్రామా 'గుస్తాఖ్ ఇష్క్' స్ట్రీమింగ్‌కు రానుండగా, జనవరి 28న 'వండర్ మాన్' అనే ఇంగ్లీష్ సిరీస్ అందుబాటులోకి వస్తుంది. ఇక జనవరి 30న 'సర్వం మాయ' అనే పాన్ ఇండియా సినిమా మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీతో పాటు ఇతర భాషల్లో విడుదల కానుంది. ఇదే సినిమాను సింప్లీ సౌత్ ప్లాట్‌ఫామ్‌లో కూడా స్ట్రీమింగ్ చేయనున్నారు. తెలుగు ఓటీటీ వేదిక ఆహా నుంచి ఫిబ్రవరి 4న 'సైక్ సిద్ధార్థ' అనే తెలుగు సినిమా విడుదల కానుంది. సైకాలజికల్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది.ఈ వారం హులు ఓటీటీ వేదికపై రెండు ఇంగ్లీష్ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. జనవరి 27న 'ఎల్లా మెకే' స్ట్రీమింగ్‌కు రానుండగా, జనవరి 30న యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన 'టిన్ సోల్జర్' అందుబాటులోకి రానుంది. ఈ రెండు సినిమాలు హాలీవుడ్ ప్రేమికులకు మంచి ట్రీట్‌గా నిలవనున్నాయి. తెలుగు ప్రేక్షకులకు సన్‌నెక్స్ట్ నుంచి కొత్త సినిమా రాబోతోంది. జనవరి 30న 'పతంగ్' అనే తెలుగు చిత్రం స్ట్రీమింగ్ ప్రారంభం కానుంది. ఫ్యామిలీ ఎమోషన్స్, సంబంధాల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా టీవీ, ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి. హెచ్‌బీవో మ్యాక్స్ నుంచి జనవరి 30న 'ఇఫ్ ఐ హ్యాడ్ లెగ్స్ ఐడ్ కిక్ యూ' అనే ఇంగ్లీష్ సినిమా విడుదల కానుంది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం అంతర్జాతీయ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.మొత్తంగా ఈ వారం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై స్ట్రీమింగ్‌కు రానున్న సినిమాలు, వెబ్ సిరీస్‌లు అన్ని వర్గాల ప్రేక్షకులకు వినోదాన్ని పంచేందుకు సిద్ధంగా ఉన్నాయి. యాక్షన్ నుంచి రొమాన్స్, థ్రిల్లర్ నుంచి ఫ్యామిలీ డ్రామా వరకు ఈ లిస్ట్ మీ వీకెండ్ బింజ్ వాచ్‌కు ఒక పర్ఫెక్ట్ గైడ్‌లా ఉపయోగపడనుంది.

## యష్ తగ్గేదేలే.. ఆ విషయంలో నో ఛేంజ్!



ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం విడుదల తేదీలపై ఫుల్ డిస్కషన్ నడుస్తోంది. పెద్ద సినిమాలన్నీ తమ షెడ్యూల్ లను మారుస్తూ, క్లాష్ తప్పించుకునే ప్రయత్నంలో ఉన్నాయి. కానీ ఆ ట్రెండ్ కు భిన్నంగా స్టార్ హీరో యష్ నటిస్తున్న భారీ చిత్రం టాక్సిక్ మేకర్స్ మాత్రం తమ నిర్ణయంపై గట్టిగా నిలబడ్డారు. తమ మూవీ రిలీజ్ డేట్ మార్చి 19 అని చెబుతూనే ఉన్నారు. కేజీఎఫ్ సిరీస్ తో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగిన యష్, మరోసారి బాక్సాఫీస్ పై కన్నేశారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇతర హీరోలు, నిర్మాతలు పోటీ భయంతో విడుదల తేదీలు మార్చుకుంటున్నా, యష్ మాత్రం ఎలాంటి వెనకడుగు వేయడం లేదని అభిమానులు సంబరపడుతున్నారు. కేజీఎఫ్ తర్వాత యష్ ఎవరినీ భయపడరంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. అయితే యష్ మార్చి నెలను ఎంచుకోవడం వెనుక స్ట్రాంగ్ లాజిక్ ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మార్చి అంటే సమ్మర్ సీజన్‌కు ఆరంభం అన్న విషయం తెలిసిందే. అది స్కూల్, కాలేజ్ హాలిడేలు మొదలయ్యే సమయం కూడా.. కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు వచ్చే టైమ్ అది.. అదే సమయంలో పాన్ ఇండియా సినిమాలకు అనుకూలమైన మార్కెట్ మార్చి అనే చెప్పాలి. అందుకే ఆ డేట్ ను వదులుకోకుండా మేకర్స్ ముందుకెళ్తున్నారని సమాచారం. ముఖ్యంగా నార్త్ టు సౌత్.. యష్ కు ప్రస్తుతం ఉన్న క్రేజ్ ను దృష్టిలో పెట్టుకుని, సినిమా భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందనే నమ్మకంతోనే నిర్ణయం తీసుకున్నారట. అయితే ఇదంతా ఒక వైపు అయితే, మరోవైపు క్లాష్ భయం కూడా లేకపోలేదు. అదే సమయంలో ఇతర భారీ సినిమాలు విడుదలవుతున్నాయి. హైకోర్టు కీలక తీర్పు ముఖ్యంగా మార్చి 19వ తేదీన ధురంధర్ సీక్వెల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. బ్లాక్ బస్టర్ హిట్ గా ఫస్ట్ పార్ట్ నిలవగా.. ఇప్పుడు సీక్వెల్ పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఆ తర్వాత వీక్ లో పెద్ది, ప్యారడైజ్ లేదా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా రానుంది. దీంతో కలెక్షన్లు డివైడ్ అయ్యే అవకాశం ఉంది. కానీ కంటెంట్ పై నమ్మకంతో టాక్సిక్ మేకర్స్ ఉన్నారట. అందుకే డేట్ మార్చడం లేదని తెలుస్తోంది. ఇక టాక్సిక్ విషయానికొస్తే.. యష్ కెరీర్ లో చాలా కీలకమైన సినిమా. కేజీఎఫ్ ఇమేజ్ ను మించి, కొత్త తరహా కథ, కొత్త స్టైల్ లో ఆయన కనిపించబోతున్నారని తెలుస్తోంది. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ అయిన టీజర్, లుక్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మూవీ సూపర్ హిట్ అవుతుందని అంచనాలు ఉన్నాయి. అదే జరిగితే.. యష్ మార్కెట్ మరింత పెరగడం ఖాయం. మరి చూడాలి సినిమా ఎలాంటి హిట్ అవుతుందో..

# ఇకపై పర్మిషన్ లేకుండా ఎన్టీఆర్ పేరు వాడితే చర్యలు.. హైకోర్టు కీలక తీర్పు



టాలీవుడ్ స్టార్ హీరో, యంగ్ టైగర్ ఎన్టీఆర్ పేరు, ఫోటోలు, గుర్తింపును అనుమతి లేకుండా వాడుతున్న డిజిటల్ దుర్వినియోగంపై ఢిల్లీ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ వ్యక్తిత్వం, ప్రచార హక్కులకు (పర్సనాలిటీ ? పబ్లిసిటీ రైట్స్) చట్టపరమైన పూర్తి రక్షణ కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆ సమయంలో కీలక వ్యాఖ్యలు కూడా చేసింది. అయితే తన పేరు, ఇమేజ్, ట్యాగ్స్ ను సోషల్ మీడియా, వెబ్‌సైట్లు, డిజిటల్ ప్రకటనలు సహా పలు విధాలుగా అనధికారికంగా వాడుతున్నారంటూ ఎన్టీఆర్ ఇటీవల ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. మొత్తం వ్యవహారాన్ని పరిశీలించిన కోర్టు, ఎన్టీఆర్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్టార్ అని తెలిపింది. అంతే కాదు.. ఆయన పేరు, గుర్తింపునకు కమర్షియల్ వాల్యూ ఉందని స్పష్టం చేసింది.  ఎన్టీఆర్ ను ప్రజలు ఎన్టీఆర్, తారక్, జూనియర్ ఎన్టీఆర్, నందమూరి తారక రామారావు జూనియర్ అనే పేర్లతో పాటు యంగ్ టైగర్, మ్యాన్ ఆఫ్ మాసెస్ వంటి ట్యాగ్స్ తో గుర్తిస్తారని కోర్టు పేర్కొంది. ఆ పేర్లు, ట్యాగ్స్ పూర్తిగా ఆయన వ్యక్తిత్వంతో ముడిపడి ఉన్నాయని వెల్లడించింది. అనుమతి లేకుండా ఎన్టీఆర్ పేరు, ఫోటోలు లేదా గుర్తింపును వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించడం చట్ట విరుద్ధమని కోర్టు తేల్చిచెప్పింది. ఇలాంటి కంటెంట్ సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్ ఫాంలలో ఉంటే వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించింది. భవిష్యత్తులో కూడా ఈ తరహా దుర్వినియోగం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ కేసులో మరో కీలక అంశం ఏమిటంటే.. గుర్తుతెలియని వ్యక్తులు కూడా ఎన్టీఆర్ పేరు లేదా ఇమేజ్ ను వాడుకుని మోసం చేస్తే వారిపైన కూడా ఉత్తర్వులు వర్తిస్తాయని కోర్టు పేర్కొంది. ఎవరైనా ఆయన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేస్తే లేదా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఎన్టీఆర్ తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరిస్తూ.. డీప్ ఫేక్ వీడియోలు, నకిలీ ప్రకటనలు, అనుమతి లేని ప్రమోషన్లు పెరిగిపోయాయని తెలిపారు. ఇవి కేవలం ఆర్థిక నష్టం చేకూర్చడమే కాకుండా, నటుడి వ్యక్తిగత ప్రతిష్ఠకు కూడా హానికరమని పేర్కొన్నారు. వాదనలను అంగీకరించిన ఢిల్లీ హైకోర్టు.. డిజిటల్ యుగంలో సెలబ్రిటీల వ్యక్తిత్వ హక్కులు అత్యంత ముఖ్యమని వ్యాఖ్యానించింది. ఒక ప్రముఖ వ్యక్తి పేరు, ఇమేజ్ కూడా వారి వ్యక్తిగత ఆస్తి లాంటిదేనని స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు డిజిటల్ దుర్వినియోగానికి చెక్ పెట్టే కీలక నిర్ణయంగా అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా సినీ, క్రీడా, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులకు సెక్యూరిటీగా నిలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎన్టీఆర్ అభిమానులు కూడా తీర్పుపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




## బర్త్ డే స్పెషల్

# హ్యాపీ బర్త్ డే కామెడీ కింగ్

## లెక్చరర్ టు టాప్ కమెడియన్



**తెలుగు సినీ అభిమానులకు బ్రహ్మానందం గురించి పరిచయం అవసరం లేదు. పండు ముసలి నుంచి చిన్న పిలల్ల దాకా, ఆయన పేరు వింటేనే పెదవులపై నవ్వుల పువ్వులు పూస్తాయి. వెండి తెరపై ఆయన కనిపిస్తే చాలు నవ్వుల్లో మునిగిపోతారు. 3 దశాబ్దాలకు పైగా తెలుగు సినిమా పరిశ్రమలో కామెడీ కింగ్ గా కొనసాగుతున్నారు. తెలుగు హాస్య నటుల్లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు బ్రహ్మానందం. ఫిబ్రవరి1వ తేదీన ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన గురించి మరిన్ని విషయాలు...**

### చిన్నప్పటి నుంచే నాటకాలపై ఆసక్తి

బ్రహ్మానందం అసలు పేరు కన్నెగంటి బ్రహ్మానందం. ఫిబ్రవరి 1, 1956లో గుంటూరు జిల్లా, ముప్పాళ్లలో జన్మించారు. తండ్రి నాగలింగాచారి, తల్లి లక్ష్మీనరసమ్మ. బ్రహ్మానందం తండ్రి రంగస్థల నటుడిగా మంచి గుర్తింపు ఉండేది. తండ్రితో పాటు ఆయన కూడా అప్పుడప్పుడు నాటకాలు వేసేవారు. కానీ, చదువును నిర్లక్ష్యం చేయలేదు. చక్కగా చదువుకుని లెక్చరర్ ఉద్యోగాన్ని పొందారు. నటన పట్ల తనకు ఎప్పుడూ ఆసక్తి తగ్గిపోలేదు. వేజళ్ల సత్యనారాయణ తెరకెక్కించిన 'శ్రీతాతావతారం' సినిమాతో చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. ఇందులో నరేష్ హీరోగా నటించగా, ఆయనకున్న నలుగురు మిత్రుల్లో బ్రహ్మానందం ఒకరుగా చేశారు. తొలుత నటించింది 'శ్రీతాతావతారం' అయినా, ముందుగా విడుదలైన సినిమా 'ఆహా నా పెళ్లంట'. ఈ సినిమాలో అరగుండు పాత్రలో నటించి అద్భుత గుర్తింపు తెచ్చుకున్నారు.

### కెరీర్ ను మలుపు తిప్పిన 'అహ నా పెళ్లంట'

దిగ్గజ తెలుగు దర్శకుడు జంధ్యాల 1987లో తెరకెక్కించిన 'అహ నా పెళ్లంట' సినిమాతో బ్రహ్మానందం కనీవినీ ఎరుగని రీతిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమాతో బ్రహ్మానందం సినీ ప్రవేశానికి గట్టి పునాదులు పడ్డాయి. ఆ తర్వాత ఆయన నటించిన అన్ని సినిమాల్లో కామెడీ పటాసుల్లా పేలింది. 'జగదేక వీరుడు అతిలోక సుందరి', 'రాజేంద్రుడు గజేం ద్రుడు', 'డబ్బు', 'జంబ లకిడి పంబ', 'యమలీల', 'అల్లుడా మజాకా', 'బావగారు బాగు న్నారా?', 'నువ్వు నాకు నచ్చావ్', 'మన్మధుడు', 'సింహాద్రి', 'వెంకీ', 'విక్రమార్కుడు', 'పోకిరి', 'ఢీ', 'కృష్ణ', 'జల్సా', 'రెడీ', 'కిక్', 'అదుర్స్', 'దూకుడు', 'జులాయి', 'బలుపు', 'అత్తారింటికి దారేది' లాంటి సినిమాల్లో అద్భుతంగా కామెడీ పండించారు. తనకు ఇచ్చిన ఏ క్యారెక్టర్ అయినా సరే అందులో పరకాయ ప్రవేశం చేసి ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తారు బ్రహ్మానందం. ఆయన నటించడం వల్లే మంచి విజయాలు అందుకున్న సినిమాలు కూడా ఉన్నాయంటే ఆశ్చర్యం కలకగమానదు. అద్భుతన నటనతో 1,200కు పైగా సినిమాల్లో నటించిన బ్రహ్మానందం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో చోటు సంపాదించుకున్నారు.

### కామెడీ బ్రహ్మకు ఎన్నో అవార్డులు

బ్రహ్మానందం తన కెరీర్ లో ఎన్నో అవార్డులు అందుకున్నారు. తన అద్భుత నటనతో 6 నంది అవార్డులు, ఒక ఫిల్మ్ ఫేర్, 3 సైమా అవార్డులను పొందారు. 'అహ నా పెళ్లంట' సినిమాలో నటనకు గాను తొలి నంది అవార్డును అందుకున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేటును అందుకున్నారు. 2009లో కేంద్ర ప్రభుత్వం బ్రహ్మానందంకు పద్మశ్రీ పురస్కారం అందజేసింది.

ప్రస్తుతం బ్రహ్మానందం సినిమాలు చేయడం తగ్గించారు. కృష్ణవంశీ 'రంగమార్తాండ' సినిమాలో నటిస్తున్నారు. ఈ నవ్వుల రేడుకు సినీ ప్రముఖులతో పాటు సినీ అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు చెప్తున్నారు. మరెన్నో సంతోషకరమైన పుట్టిన రోజులు జరుపుకోవాలని సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షిస్తున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 30 2026



# ఇరుగు పొరుగు

మంచి సినిమాను భాషతో సంబంధం లేకుండా తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. సొంత భాషా చిత్రంలా అక్కున చేర్చుకుంటారు. తమిళ, కన్నడ, మలయాళ, హిందీ ఇలా ఏ భాష నుంచి రిలీజ్ అయినా అందులో కంటెంట్ ఉంటే? ఆదరణకు నోచుకున్నాయే తప్ప తిరస్కరణకు గురి కాలేదు. వ్యక్తిగత అభిప్రాయాలుగానీ, వివక్ష గానీ ఏ భాషపై ఏనాడు చూపించలేదు. అదే తెలుగు ప్రేక్షకుల గొప్పతనం. భాషకు భాషతో సంబంధం లేదంటూ తెలుగు సినిమా పెద్దలు కూడా ఎప్పుడూ చెప్పే మాట ఇదే. కళకు భాషతో సంబంధం ఏంటని అన్ని భాషా చిత్రాల్ని ఎంతో ప్రోత్సహిస్తారు. అవసరమైతే వారే రంగంలోకి దిగి ప్రచారం చేస్తారు. అందుకే టాలీవుడ్ అంటే ఫరభాషలకు అత్తారిల్లుగా మారింద న్నది కాదనలేని నిజం. మరి అలాంటి అత్తారింటిపై పరభాషలు తమ మాతృభాషను ఏ స్థాయిలో రుద్దు తున్నారంటే? చివరికి టైటిల్స్ కూడా మార్చకుండా సొంత భాషా టైటిల్స్ తో తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఒకప్పుడు భాషకు తగ్గట్టు టైటిల్స్ మార్చేవారు. కానీ కొంత కాలంగా టైటిల్స్‌లో ఎలాంటి మార్పులు ఉండటం లేదు. తొలుత ఈ సంస్కృతికి నాంది పలికింది తమిళ సినిమా. అక్కడ స్టార్ హీరోలు నటించిన చాలా సినిమాలు తమిళ టైటిల్స్ తోనే ఈ రెండేళ్ల కాలంగా రిలీజ్ అవుతున్నాయి. భాషను రుద్దాలనే భావనతో రిలీజ్ చేస్తున్నారా? టైటిల్ మారిస్తే జరగరాని నష్టం జరుగుతుందని మార్చడం లేదా? అన్నది తెలియదు గానీ ఎందుకు? ఆటైటిల్స్‌తో రిలీజ్ చేస్తు న్నారు? అని అడిగే నాధుడు మాత్రం ఒక్కడు కూడా లేడు. సూర్య నటించిన ‘ఈటీ‘, ‘కంగువా‘, ‘కరుప్పు‘ సహా చాలా సిని మాలు అవే టైటిల్స్‌తో రిలీజ్ అయ్యాయి. విక్రమ్ సినిమాలు తంగలాన్, వీర ధీర సూరన్, శివకార్తికే యన్ నటించిన అమరన్, ఆయలాన్, మదరాసి టైటిల్స్ తో తెలుగు మార్కెట్ లోకి వచ్చాయి. తాజాగా ఓ మలయాళ సినిమా కూడా స్వభాష టైటిల్ తోనే తెలుగులో రిలీజ్ అవుతుంది. టివినో థామస్ హీరోగా నటించిన పల్లి చట్టాంబి అదే టైటిల్‌తో తెలుగులో విడుదలవుతుంది. ఈ టైటిల్ చూసి తెలుగు ఆడి యన్స్ ఒక్కసారిగా కంగారు పడ్డారు. టైటిల్ అర్థం కాక, దాని మీనింగ్ తెలి యక రకరకాల కామెంట్లు పెడుతున్నారు. అదే సినిమాకు చక్కని ఓ తెలుగు టైటిల్ పెడితే? అర్థమయ్యేది . ఎంతో అందంగానూ ఉండేది. మరి సినిమాల్ని ఇలా రిలీజ్ చేయడం వెనుక అంతరార్థం ఏంటి? తమ ఐడెంటిటీ కోసం ఇలా చేస్తున్నారా? భాషను పరభాషలో కూడా రుద్దాలనే భావ నతోనా? అంటూ తెలుగు ఆడియన్స్ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమ సహా పెద్దల నుంచి స్పందన కరువైనా ప్రేక్షకుల్లో మార్పు రావడం సంతోషించ దగ్గ విష యం.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 30 2026








# వారిపై పోలీసులకు ఫిర్యాదు

టాలీవుడ్ సినీ నిర్మాత ఎస్కేఎన్ తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారంపై కఠినంగా స్పందించారు. తన పేరుతో నకిలీ ఖాతాలు తెరిచి, తాను నిర్మిస్తున్న సినిమాతోపాటు అందులో నటిస్తున్న నటీనటులపై అవమానకరమైన, తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేస్తున్న కొందరిపై ఆయన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆ విషయం ఇప్పుడు సినీ వర్గాల్లో వైరల్ గా మారింది. అయితే ఇటీవల కొన్ని సోషల్ మీడియా హ్యాండిల్స్ నిర్మాత ఎస్కేఎన్ ను అనుకరిస్తూ పోస్టులు పెడుతున్నాయని ఆయన గుర్తించారు. ఆ పోస్టుల్లో సినిమా గురించి తప్పుడు వార్తలు, నటీనటులపై అభ్యంతరకర వ్యాఖ్యలు, ప్రాజెక్ట్ కు నష్టం కలిగించేలా రూమర్లు వ్యాప్తి చేస్తున్నారని ఎస్కేఎన్ తన ఫిర్యాదులో ఆరోపించారు. ఆ చర్యల వల్ల ప్రేక్షకుల్లో అయోమయం ఏర్పడుతోందని, చిత్ర బృందానికి అనవసరమైన నెగిటివిటీ వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విషయంపై ఆయన సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫేక్ అకౌంట్స్ ఎవరు మెయింటైన్ చేస్తున్నారో.. వెనుక ఎవరు ఉన్నారో అనే కోణంలో విచారణ సాగుతోందని పోలీస్ అధికారులు తెలిపారు. అంతే కాదు సోషల్ మీడియా ప్లాట్ ఫాంల నుంచి సంబంధిత




అకౌంట్ల వివరాలు సేకరించే ప్రక్రియను ఇప్పటికే మొదలు పెట్టినట్లు సమాచారం. అయితే కావాలనే సినిమాకు చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశంతో జరిగిన కుట్రగా భావిస్తున్నట్లు ఎస్కేఎన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. సినిమా విడుదలకు ముందు ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం వల్ల ప్రేక్షకులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, అందుకే చట్టపరమైన చర్యలకు దిగాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించబోమని అన్నారట. కాగా.. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, సెలబ్రిటీలు, నిర్మాతలు, దర్శకులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సినీ నిపుణులు సూచిస్తున్నారు. నకిలీ అకౌంట్లు, ఫేక్ న్యూస్, ట్రోలింగ్ ల వల్ల వ్యక్తిగత జీవితాలకే కాదు, వృత్తి జీవితాలకు కూడా తీవ్ర నష్టం కలుగుతోందని వారు అంటున్నారు. రోజురోజుకు ఇలాంటి ఘటనలు ఎక్కువవుతున్నాయని చెప్పాలి. ప్రస్తుతం ఎస్కేఎన్ తాజాగా ఇచ్చిన ఫిర్యాదుపై నమోదు అయిన కేసు విచారణ దశలో ఉందని, నిందితులను త్వరలో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారికి గట్టిగా హెచ్చరికగా నిలుస్తుందని సినీ వర్గాలు ఇప్పుడు అభిప్రాయపడుతున్నాయి. అందుకే అంతా జాగ్రత్తగా వ్యవహరించాలని చెబుతున్నాయి. మరి ఎస్కేఎన్ ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.








# పూరి చెప్పిన పెంగ్విన్ కథ

'పూరి మ్యాజింగ్స్' పేరుతో పూరి జగన్నాథ్ యూట్యూబ్ లో జీవిత సత్యాలు బోధిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ ఎన్నో అంశాలపై పూరి శైలిలో క్లాస్‌లు తీసుకున్నారు. వాటిని స్ఫూర్తిగా తీసుకుని మారిన వాళు..మారుతున్న వాళ్లు..అనుసరిస్తున్న వాళ్లు ఎంతో మంది. రియలైజేషన్‌కి సంబంధించి పూరి సూక్తులు నిజంగా ఎంతో కనెక్ట్ అవుతుంటాయి. పూరి జీవిత సత్యాలు ఎంతో నర్మగర్భం. అందుకే యువతని విపరీతంగా బాగా ఆకర్షిస్తుంటాయి. తాజాగా ఓ రెండు పెంగ్విన్ పక్షలకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇది పాత వీడియో అయినా? పూరి చెప్పిన స్టోరీకి...ఆ రెండు పెంగ్విన్ పక్షల మధ్య గ్యాప్ కు పర్ఫెక్ట్ గా సింక్ అయింది. నిజంగా పూరి పెంగ్విన్ ల గురించి కూడా ఇంత అద్భుతంగా ఎలా చెప్పగలిగాడు అనిపిస్తుంది. వివరాల్లోకి వెళ్తే..ఆ పెంగ్విన్ వీడియో ఈనాటిది కాదు. 15 ఏళ్ల క్రితం నాటింది. ఆ వీడియో లో రెండు పెంగ్విన్ పక్షులుండగా అందులో ఒకటి ఒకే చోట ఆగిపోయింది. మరో పెంగ్విన్ మాత్రం మంచు కొండవైపు నడుచుకుంటూ వెళ్తోంది. నడిస్తే రెండు జంటగా నడవాలి. ఒకటే నడవడం ఏంటి? అని చాలా మందిలో సందేహం ఉంది.. దీని వెనుక ఓ గొప్ప ఎమోషనల్ స్టోరీ ఒకటుంది. అది తెలిస్తే? హృదయం ఉన్న ప్రతీ జీవి కన్నీరు కార్చడం ఖాయం. ఆ పెంగ్విన్ పక్షి ఒంటరిగా కొండ వైపుకు ఎందుకు వెళుందంటే? అందుకు గల అసలు కథని పూరి జగన్నాథ్ గతంలోనే చెప్పాడు. ఆడ, మగ పెంగ్విన్ లలో మగ పెంగ్విన్ ఆడ పెంగ్విన్ కి ఎంతో నమ్మకంగా, నిజాయితీగా ఉంటుందిట. ఆడ పెంగ్విన్‌ని మగ పెంగ్విన్ తన భాగస్వామిగా అనుకుంటే? జీవితంలో చీట్ చేయడానికి వీల్లేదు. ఒకవేళ ఆడ పెంగ్విన్ గనుక మోసం చేస్తే ఆ బాధని మగ పెంగ్విన్ ఎంత మాత్రం తట్టుకో లేదుట. అప్పటి నుంచి ఆ రెండు పెంగ్విన్‌లు కలిసి ఉండటాన్ని కష్టంగా భావిస్తాయట. దీంతో ఆడ పెంగ్విన్ ఆ జాతిని, సముద్రాన్ని వదిలేసి దూరంగా వెళ్లిపోతుందిట. నుంచుని నుంచుని ఆకలతో అలమటించి కన్ను మూస్తుందిట. అంటే ఏదైనా తప్పు జరిగినా ? ఆ తప్పు తెలియనంత వరకే. తెలిసిన తర్వాత ఆడ పెంగ్విన్ రియలైజ్ అయినా? ఆ జాతి సమూహంలో మళ్లీ భాగం కావడం అసాధ్యం. సింగిల్ లైఫ్ ని సింగిల్ గానే లీడ్ చేయాలి. ఆ పెయిన్ తట్టుకోలేక తిండి లేక చనిపోతుందని గతంలో పూరి సూక్తుల్లో భాగంగా బయటకు వచ్చింది. ఇప్పుడా రెండు పెంగ్విన్‌ల సన్నివేశం చూస్తుంటే? పూరి చెప్పింది పచ్చి వాస్తవం అని తేలింది.

## డైరెక్టర్ స్పెషల్

మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు.సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం మెగా బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**పవన్ కళ్యాణ్ చిత్రాన్ని అభినందించారు.. ఎలా అనిపించింది ?**

కళ్యాణ్ అభినందించడం చాలా ఆనందాన్నిచ్చింది. అలాగే ఇండస్ట్రీలో డైరెక్టర్స్, హీరోస్ చాలామంది పర్సనల్‌గా ఫోన్ చేశారు, మెసేజ్లు పెట్టారు. ఈ సక్సెస్ ని మాతో పాటు ఇండస్ట్రీ సెలబ్రేట్ చేసుకోవడం చాలా హ్యాపీనెస్ ఇచ్చింది.

**ఈ సినిమాలో చిరంజీవి గారు యంగ్ స్లీక్ లుక్ లో కనిపించారు కదా.. మీరు క్యారెక్టర్ చెప్పినప్పుడే ఇలా అనుకున్నారా?**

ఈ సినిమా కోసం ఆయనకి ఫస్ట్ ఫోటో షూట్ చేయగానే లుక్ చూసి స్టన్నింగ్ గా అనిపించింది. ఈ లుక్కు చాలా వావ్ ఫ్యాక్టర్ల ఉండబోతుందనిపించింది. చాలా గ్లామర్ గా ఉన్నారు. సన్నబడిపోయారు. ఈ లుక్కు సినిమా అంతా ఉంటే ఆడియన్స్ ఈ లుక్ కి ఫిదా అయిపోతారు అనిపించింది. ఆయన లుక్కు, స్క్రిప్ట్, టైమింగ్, బాడీ లాంగ్వేజు అన్నీ కుదిరాయి, వింటేజ్ చిరంజీవి గారిని చూసి అందరూ మెస్మరైజ్ అయ్యారు. వింటేజ్ మెగాస్టార్ ని చూపించే అవకాశం నాకు ఇచ్చినందుకు చిరంజీవి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

చిరంజీవి గారికి నేచురల్‌గా ఒక టైమింగ్ ఉంటుంది. అలాంటి కథతో ఆయన ప్రజెంట్ చేయగలిగితే అద్భుతంగా ఉంటుందని అనిపించింది. అదే జరిగింది. అన్ని జనరేషన్ ఆడియన్స్ సినిమాని అద్భుతంగా ఎంజాయ్ చేస్తున్నారు.

**చిరంజీవిగారిని వెంకటేష్‌గారిని ఒకే సినిమాతో తీసుకొచ్చారు కదా.. ఆ ఒత్తిడి మీద ఉండేదా?**

చిరంజీవిగారు వెంకటేష్‌గారు కలిసి కనిపించబోతున్నారంటే కచ్చితంగా చాలా అంచనాలు ఉంటాయి. అందరికీ నచ్చేలా ప్రజెంట్ చేయడం కూడా పెద్ద టాస్క్. అయితే చిరంజీవి గారు వెంకటేష్ గారి మధ్య ఉన్న నేచురల్ ఫ్రెండ్షిప్ వల్ల నా వర్క్ ఈజీ అయింది. థియేటర్స్ లో చిరంజీవి గారు వెంకటేష్ గారి సీన్స్ చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ ఎంజాయ్ చేస్తున్నారు.

చిరంజీవిగారితో పనిచేయడం మైండ్ బ్లోయింగ్ ఎక్స్పీరియన్స్. నేను ఆ ఇద్దరు స్టార్స్‌ని చూస్తూ పెరిగాను. వాళ్ళని డైరెక్ట్ చేయడం ఒక డ్రీమ్. వాళ్లని ఇమిటేట్ చేస్తూ డాన్స్ చేయడం అనేది మెమరబుల్ ఎక్స్పీరియన్స్. ఇలాంటి అవకాశం వచ్చినప్పుడు ఆ ఇద్దరితో కలిసి డాన్స్ చేయాలని ఫిక్స్ అయిపోయాను. చిరంజీవి గారు నన్ను ఎంతో ప్రోత్సహించారు. బెల్ట్ స్టెప్‌ని పర్ఫెక్ట్‌గా చేయమని ఎంకరేజ్ చేశారు. ఆ సీక్వెన్స్ నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**ఇందులో ప్రతి సీక్వెన్స్ అద్భుతంగా వర్కౌట్ అయింది కదా.. రైటింగ్ రైటింగ్ ప్రాసెస్ ఎలా సాగింది?**

శంకర్ వరప్రసాద్ క్యారెక్టర్ జర్నీ చూపిద్దాం అనుకున్నాను. సినిమా వన్ మ్యాన్ షోలా అనిపిస్తుంది. ప్రతి సీను ఆయన చుట్టూ చుట్టూతనే వెళ్తాం. నేను ఏ స్క్రీన్ ప్లే అయితే రాసుకున్నాను దాని ప్రకారం చేయడం జరిగింది. అయితే శశిరేఖ లవ్ ట్రాక్ మాత్రం ముందు స్క్రిప్ట్‌లో మధ్యలో వస్తే బాగుంటుంది అనుకున్నాను. కానీ స్క్రీన్ ప్లే ప్రకారం అది బిగినింగ్ వస్తేనే ఇంకా కనెక్టింగ్‌గా ఉంటుందని దాన్ని ముందుకు తీసుకురావడం జరిగింది. అది ఇంకా అద్భుతంగా వర్క్ అయ్యింది.



సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం జనవరి 30 2026




సాధారణంగా హీరోయిన్స్ ఇండస్ట్రీలోకి రావాలనే కోరికలో భాగంగా మోడల్ గా కెరియర్ మొదలుపెట్టి.. ఆ తర్వాత హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతున్నారు. అయితే ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటున్నారా అంటే చెప్పలేని పరిస్థితి. కొంతమంది దశాబ్దాల తరబడి ఇండస్ట్రీలోనే కొనసాగితే.. మరికొంతమంది ఒకటి రెండు చిత్రాలకే దూరమవుతున్నారు. ఇంకొంతమంది తెలుగులో సినిమాలు చేసి ఇక్కడ మళ్ళీ అవకాశాలు లభించక.. పక్క భాష ఇండస్ట్రీలో అవకాశాలు అందుకుంటున్న విషయం తెలిసిందే. ఇక అలా అవకాశాలు వెతుక్కునే పనిలో మరోవైపు సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని దర్శకనిర్మాతల దృష్టిలో పడే ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ తమ అందంతో గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సెలబ్రిటీస్ వారు షేర్ చేసే ఫోటోలు అభిమానులను మరింత ఖుషీ చేస్తున్నాయని చెప్పాలి. కొంతమంది అందాలు ఆరబోస్తుంటే మరి కొంతమంది చీర కట్టులో సాంప్రదాయంగా కనిపించి అభిమానులకు దగ్గరవుతున్నారు. అలాంటి వారిలో సోనాల్ చౌహాన్ కూడా ఒకరు. తాజాగా ఇన్స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలు పంచుకున్న ఈ ముద్దుగుమ్మ.. పొట్టి నిక్కర్లో తన అందాలతో అభిమానులను ఆకట్టుకుంది. వైట్ టాప్ , డెనిమ్ షాట్ లో అందాలు ఆరబోసిన ఈ ముద్దుగుమ్మ భిన్నమైన ఫోజులతో ఫోటోలకు ఫోజులిచ్చింది. ఇక అమ్మడి అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతున్నారు. ఇక సోనాల్ చౌహాన్ విషయానికి వస్తే.. మలేషియాలోని సారవాక్ రాష్ట్రంలోని మిరిలో 2005లో మిస్ వరల్డ్ టూరిజం కిరీటాన్ని సొంతం చేసుకుంది . ఈ కిరీటాన్ని అందుకున్న తొలి భారతీయురాలు కూడా ఈమె కావడం గమనార్హం. ఆ తర్వాత ప్రముఖ కవర్ పేజీలపై కూడా సందడి చేసింది ఈ ముద్దుగుమ్మ. ఇక తొలిసారి హిమేష్ రేహమ్మియా తీసిన ఆప్ కా సురూర్ అనే చిత్రం ద్వారా వెండితెరకు తొలిసారి పరిచయమైంది. ఇందులో ఇమ్రాన్ హష్మీ సరసన నటించిన ఈమె తొలిసారి తెలుగులో 2008లో ఇంద్రధనస్సు అనే సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 30 2026




బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ నటించిన డిజే టిల్లు సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో ఒక్కసారిగా గ్లామర్ క్రేజ్ సంపాదించుకుంది. డీజే టిల్లు తర్వాత నేహాకు తెలుగు ప్రేక్షకుల నుంచి ఓ రేంజ్ క్రేజ్ వచ్చేసింది. దీంతో టాలీవుడ్ ఇండస్ట్రీలో నేహాకు వరుస అవకాశాలు క్యూ కట్టాయి. మాస్ కా దాస్ విశ్వక్ దాస్ హీరోగా నటించిన గ్యాంగ్ ఆఫ్ గోదావరి చిత్రంలో కనిపించింది. హీరో కార్తికేయ జోడిగా బెదురులంక 2012 చిత్రంలో నటించింది. అయితే అందమెంత ఉన్న ఇప్పటికీ ఈ ముద్దుగుమ్మ స్టార్ డమ్ మాత్రం రాలేదు. ఓవైపు సినిమాలు చేస్తున్న ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఇటీవలే మరోసారి టిల్లు స్క్వేర్ చిత్రంలో కనిపించింది. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. కానీ సోషల్ మీడియాలో ఈ అమ్మడు చేసే రచ్చ గురించి చెప్పక్కర్లేదు. నిత్యం లేటేస్ట్ గ్లామర్ ఫోటోషూట్లతో ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. డీజీ టిల్లు సినిమా రాధికగా ఆడియన్స్ ను ఒక రేంజ్ లో మెప్పించింది నేహా శెట్టి. తాజాగా ఈ బ్యూటీ ట్రెండీ డ్రెస్సులు ఫోటో షూట్ చేసింది. ఓరచూపులతో కొర్రుళ్లను కవ్విస్తుంది ఈ బ్యూటీ.

సూర్య
www.suryaa.com
నేటి దినపత్రిక
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర




హీరోయిన్ నభా నటేష్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. బ్లాక్ కలర్ హాఫ్ శారీలో అందంగా కనిపిస్తూ ఫోటోలకు అందమైన ఫోజులిచ్చింది. హీరోయిన్ నభా నటేషన్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఈ ఫోటోల్లో నభా చాలా అందంగా కనిపిస్తోంది. బ్లాక్ కలర్ ఓణీకి పట్టు అంచు, గోల్డ్ కలర్ లెహంగా.. బ్లౌజ్ ఎంతో అందంగా ట్రెంఈగా ఉంటుంది. పట్టుపావడాతో ఎంతో అందంగా ఉంది. సొగసరి సోయగాలు చూసి కుర్రాళ్లకు చమటలు పడుతున్నాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 30 2026




హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ లేటెస్ట్ ఫోటోలతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటారు. స్టైలీష్ లుక్‌లో ఆమె తాజాగా జరిపిన ఫోటోషూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి. స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆమె ‘వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ’ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించారు. ఈ సినిమా రకుల్ కెరీర్‌లో టర్నింగ్ పాయింట్‌గా మారింది. తర్వాత వరుసగా స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేకమైన క్రేజ్ తెచ్చుకుంది. రకుల్ ఢిల్లీలోని ఒక మిలటరీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో జన్మించారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, డెడికేషన్‌తో ఎదిగిన ఆమె కాలేజీ చదువుకునే రోజుల్లోనే మోడలింగ్ ప్రారంభించారు. కేవలం 18 ఏళ్ల వయసులో పాకెట్ మనీ కోసం చేసిన ఆ ప్రయత్నమే తర్వాత ఆమె కెరీర్‌కి బాట వేసింది. రకుల్ ప్రీత్ సింగ్ 2009లో  కన్నడ సినిమా ‘గిల్లి’ తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. కానీ ఆమెకు తెలుగు సినిమాల్లో అవకాశం రావడం కొంచెం ఆలస్యమైంది. టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ రూపొందించిన ‘దేశముదురు’లో తొలుత రకుల్‌నే హీరోయిన్‌గా అనుకున్నారు. అయితే కొన్ని కారణాల వల్ల ఆమె ఆ ఆఫర్‌ను తిరస్కరించడంతో, ఆ అవకాశం హన్సిక మోత్వానీకి దక్కింది. ప్రస్తుతం ఆమె లేటెస్ట్ ఫొటో షూట్ ఇంటర్నెట్‌లో వైరల్ అవుతుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 30 2026




పాన్ ఇండియా నంబర్ వన్ బ్యాచిలర్ నేనేలా అంటూ ప్రభాస్ సందడి చేసిన ది రాజా సాబ్ సినిమాలోని పాటలో హీరోయిన్ రిద్ధి కుమార్. దేశీ సాగరకన్య అంటూ ఆవిడ షేర్ చేసిన ఫోటోలు ఆ మధ్య మంచి ఫాలోయింగ్ వచ్చాయి.  ఇంతకు ముందు ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్ రాధే శ్యామ్‌లో ఓ చిన్న రోల్ చేసింది. ఆ తర్వాత ఏకంగా రాజా సాబ్‌లో హీరోయిన్ రోల్ చేసే ఛాన్స్ అనుకుంది. ది రాజా సాబ్ ఫస్ట్ సాంగ్ లో రిద్ధి అదరగొట్టేసింది. రెబల్ సాబ్ అంటూ సాగిన ఆ పాటలో రిద్ధి కుమార్ కనిపించింది. రాధే శ్యామ్ కంటే ముందు తెలుగులో రాజ్ తరుణ్ లవర్ సినిమాలోనూ రిద్ధి కుమార్ నటించింది. ప్రస్తుతం ఆరెంజ్ కలర్ క్రాప్ టాప్‌లో అదరగొట్టేస్తుంది. ఆరెంజ్ కలర్ లెహంగా, బ్లౌజ్, చున్నీ ట్రెడిషనల్ డ్రెస్‌లోనే హాట్ ఫోటోలకు ఫోజిలిస్తూ కుర్రాళ్ల గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తుంది ఈ భామ.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జనవరి 30 2026


చిత్ర పరిశ్రమలో నటీనటుల మధ్య ఆధిపత్య పోరు సహజమే. బ్లాక్ అండ్ వైట్ రోజుల నుంచి నేటి వరకు ఇది కొనసాగుతూనే ఉంది. మాటా మాటా అనుకోవడం, ఇగోలు, ఇతర కారణాలతో నటీనటులు తమ కో స్టార్స్‌తో వైరం పెట్టుకుంటున్నారు. చిన్న చిన్న వివాదాలతో దశాబ్ధాల పాటు మాట్లాడుకోని వారు చిత్ర పరిశ్రమలో ఎందరో ఉన్నారు. ఇక కొందరు మాత్రం తమ సహనటులపై ఇంటర్వ్యూలలో సీరియస్‌గా కామెంట్స్ చేస్తుంటారు. తాజాగా పాన్ స్టార్ ప్రభాస్ సరసన ది రాజా సాబ్ మూవీలో హీరోయిన్‌గా నటించిన మాళవిక మోహనన్ ఓ స్టారో హీరోయిన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. నయనతారతో వివాదం... విలక్షణ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు మాళవిక మోహనన్. తమిళ్, మలయాళ భాషల్లో పలు హిట్ చిత్రాలలో నటించిన ఆమె వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంలోనూ ముందుంటున్నారు. ఏ విషయంపై అయినా ఉన్నది ఉన్నట్లుగా కామెంట్ చేసే మనస్తత్వం కావడంతో వివాదాల్లో చిక్కుకుంటున్నారు. కొద్దినెలల క్రితం లేడీ సూపర్‌స్టార్ నయనతారకు, మాళవికకు మధ్య నడిచిన వివాదం చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. నయనతార లేడీ సూపర్‌స్టార్ అని పిలవడం తనకు నచ్చదని.. సూపర్ స్టార్ అంటే సరిపోతుందని, ప్రత్యేకించి లేడీ సూపర్‌స్టార్ అని పిలవాల్సిన అవసరం లేదు. దీపికా పదుకొణె, కత్రినా కైఫ్, అలియా భట్ తదితర హీరోయిన్లను సూపర్ స్టార్స్ అంటారు తప్పించి ప్రత్యేకంగా లేడీ సూపర్‌స్టార్ అని పిలవరని వ్యాఖ్యానించింది. ఇదే కాదు.. గతంలో ఓ సినిమాలో నయన్ నటనపైనా ఘాటు వ్యాఖ్యాలు చేసింది మాళవిక. ఓ చిత్రంలో హాస్పిటల్ బెడ్‌పై జరిగే సీన్‌లో ఓ స్టార్ హీరోయిన్ ఫుల్ మేకప్ వేసుకుంది, జుట్టు కూడా చెదరలేదు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జనవరి 30 2026


భారతీయ సినీనటి. పలు తెలుగు చిత్రాలలో కూడా నటించింది. ఈమె తెలుగులో పది సినిమాలకుపైగా నటించింది. డార్లింగ్, ఆర్య , మరో చరిత్ర, అధినేత, టార్గెట్, మొగుడు వంటి హిట్ చిత్రాలలో నటించింది. శ్రద్ధా తెలుగులోనె కాకుండా హింది, కన్నడ, మళయాళం వంటి భాషలలో కూడా నటించింది. హీరోయిన్ శ్రద్ధా దాస్ సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటారు. ఆమె తాజాగా జరిపిన ఫోటోషూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి. అందం, అభినయం దండిగా ఉన్నప్పటికీ స్టార్ రేసులో వెనుకబడ్డారు శ్రద్ధాదాస్. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి దాదాపు 18 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ స్టార్ హీరోయిన్ అనిపించుకోలేకపోయారు. అయినప్పటికీ విశ్రాంతి లేకుండా పోరాటం సాగిస్తూనే ఉన్నారు శ్రద్ధా దాస్. ముంబైలో స్థిరపడిన బెంగాలీ కుటుంబంలో పుట్టారు శ్రద్ధా దాస్. ప్రఖ్యాత నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాస్‌లో నటనలో ఓనమాలు దిద్దారు శ్రద్ధ. మెక్‌డొనాల్డ్స్ , ఆరిస్ట్రోకాట్‌లకు చెందిన దాదాపు 400 క్యాటలాగ్స్‌లో కనిపించి సంచలనం సృష్టించారు శ్రద్ధా దాస్. అలాగే గ్లాడ్‌రాగ్స్ అకాడమీలోనూ శిక్షణ తీసుకున్నారు ఈ ముద్దుగుమ్మ.

2008లో అల్లరి నరేష్ హీరోగా వచ్చిన సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం సినిమా ద్వారా టాలీవుడ్‌తో పాటు వెండితెరపై అడుగుపెట్టారు శ్రద్ధా దాస్. అనంతరం అధినేత, టార్గెట్, డైరీ, ఆర్య 2, మరో చరిత్ర, డార్లింగ్, నాగవల్లి, ముగ్గురు, మొగుడు, బందీపోటు, సూపర్‌స్టార్ కిడ్నాప్, గుంటూరు టాకీస్, డిక్టేటర్, ఆట, పీఎస్‌వీ గరుడవేగ, ఏక్ మినీ కథ, నిరీక్షణ, పారిజాతాపహారణం సినిమాలలో నటించారు శ్రద్ధా దాస్.



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జనవరి 30 2026 18

టాలీవుడ్ లో కొత్త కొత్త భామలు చాలా మంది రాణిస్తున్నారు. మన హీరోయిన్స్ మాత్రమే కాకుండా ఇతర బాషల నుంచి వచ్చిన హీరోయిన్స్ కూడా మన దగ్గర సినిమాలు చేస్తూ మెప్పిస్తున్నారు. కానీ వారి పోటీని కొంతమంది తట్టుకోలేకపోతున్నారు. స్టార్ హీరోయిన్స్ బడా సినిమాలు చేస్తుంటే కుర్ర హీరోయిన్స్ చిన్న సినిమాలతో హిట్స్ అందుకుంటున్నారు. కానీ మరికొందరు భామలు మాత్రం అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. వారిలో నాభ నటేష్ ఒకరు. ఈ ముద్దుగుమ్మకు మంచి క్రేజ్ ఉంది. చేసింది తక్కువ సినిమాలే కానీ తన అందంతో అభిమానులను సొంతం చేసుకుంది ఈ వయ్యారి. నన్నుదోచుకుందువటే సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించిది ఈ భామ. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసి ఆకట్టుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో తన అందం నటనతో కవ్వించింది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. డిస్కో రాజా, అదుగో, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో తదితర సినిమాల్లో నటా నటేష్ అభినయానికి మంచి మార్కులు పడ్డాయి. కానీ ఆ సినిమాలేమీ హిట్ కాలేదు. దాంతో ఈ అమ్మడికి అవకాశాలు తగ్గాయి. అదే సమయంలో ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి కోలుకొని వరుసగా సినిమాలను లైనప్ చేసింది. కానీ ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో గుర్తింపు మాత్రం దక్కించుకోలేకపోతోంది.



నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం





ఉస్తాద్‌భగత్‌సింగ్ పూజా కార్యక్రమాలు



పద్మశ్రీ విజేతలు మురళీ మోహన్‌లను ప్రత్యేకంగా సన్మానించిన మెగాస్టార్ చిరంజీవి



పురుష కార్యక్రమం



ఛాయ్‌వాలా ఈవెంట్

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



## ఆషికా రంగనాథ్

